News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :120 | ఖమ్మం | సోమవారం, జూన్ 16, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

### జూన్16న జనాభా గణనకు
## గెజిట్ నోటిఫికేషన్



ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న దేశ జనాభా గణన ప్రక్రియ వేగంగా సాగుతోంది. సోమవారం (జూన్ 16) జనాభా గణనకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆదివారం హెూంమంత్రి 16 జనాభా గణనపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 16 వ జనాభా గణన 2027లో జరగనుంది. మొత్తం రెండు దశల్లో జనాభాగణన జరుగనుంది. మొదటి దశలో ఇంటి జాబితా ఆపరేషన్ ద్వారా గృహాల పరిస్థితి, ఆస్తులు,

వివరాలు 2లో..

### నేడు తెలంగాణ
## కేబినెట్ భేటీ

- మ.3 గంటలకు సచివాలయంలో సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే చాన్స్



జూన్ 16న మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. . ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్లో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నారు. అంతేకాక రైతు భరోసా నిధుల సమీకరణపై చర్చించే అవకాశం ఉంది. మరోవైపు ఈ నెలాఖరులో గా స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిర్వహించే క్యాబినెట్ సమావే శంలో చర్చించిన అనంతరం ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ విషయంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.



### విద్యార్థుల భవిష్యత్తే
# రాష్ట్ర భవిష్యత్తు


- మెరుగైన విద్య కోసం ఎంతైనా ఖర్చు చేస్తం: భట్టి
- విక్టోరియా మెమోరియల్ స్కూల్ ఆధునికీకరణ, ప్రహరీ కోసం రూ.5 కోట్లు మంజూరు
- వీఎం హెూమ్‌లో డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు

విద్యా రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా భావిస్తున్నదని, మెరుగైన విద్య కోసం ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తామని భట్టి తెలిపారు. ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమంలో విద్యార్థుల సమక్షంలో భట్టి బర్త్ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యతోనే మానవ వనరులు మెరుగుపడతాయన్నారు. ఇంతటి ప్రాధాన్యం ఉన్న విద్యా రంగానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి కూడా ప్రపంచంతో పోటీపడేలా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ. 200 కోట్ల పెట్టుబడితో ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో మొదటి దశలో రూ. 11,600 కోట్లతో 100 పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కొత్తపేటలోని విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామన్నారు. ఈ మెమోరియల్ చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు రూ5. కోట్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ట్రాన్స్ కో శాఖలోని సీఎస్ఆర్ ఫండ్స్

వివరాలు 2లో..

## పూణె వంతెన కూలి ఆరుగురు మృతి..

### ఒక్కొక్కరికి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా



పూణెలో ఇంద్రాయణి నదిపై వంతెన కూలిన ఘటనలో మృతుల సంఖ్య ఆరు(6)కు చేరింది. మరో 25 మంది గాయపడ్డారు. ఈ దుర్ఘటన పూణె జిల్లాలోని కుందమాల గ్రామ సమీపంలో జరిగింది. ఈ ఘటనపై మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున

వివరాలు 2లో..

### బాసరలో విషాద ఘటన...
## గోదావరిలో నీటమునిగి ఐదుగురు మృతి

- పుణ్యస్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు గోదావరిలో మునిగి మృతి
- మృతులంతా హైదరాబాద్ చింతల్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు
- నీటి లోతుపై అవగాహన లేకపోవడమే ప్రమాదానికి కారణం
- మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి, అధికారులకు కీలక ఆదేశాలు



తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన బాసరలో గోదావరి నదిలో పుణ్యస్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో బాసరలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులంతా హైదరాబాద్‌లోని

వివరాలు 2లో..

## సైప్రస్ చేరుకున్న ప్రధాని మోదీ.. ఎయిర్ పోర్టుకు వచ్చిన దేశాధ్యక్షుడు

- ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన ప్రారంభం
- తొలి విడతగా సైప్రస్‌కు చేరుకున్న భారత ప్రధాని
- విమానాశ్రయంలో మోదీకి ఆత్మీయ స్వాగతం పలికిన సైప్రస్ అధ్యక్షుడు
- భారత్-సైప్రస్ ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చలు
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండా
- రెండు దశాబ్దాల తర్వాత ఓ భారత ప్రధాని సైప్రస్ సందర్శన



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సైప్రస్‌కు చేరుకున్నారు. కెనడా, క్రొయేషియాలను కూడా సందర్శించనున్న ఈ పర్యటనకు సైప్రస్‌తో శ్రీకారం చుట్టారు. ఈ పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు. సైప్రస్‌లోని విమానాశ్రయంలో ప్రధానమంత్రి మోదీకి ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్, ఆర్థిక

వివరాలు 2లో..

## భారత్-పాక్ మధ్య నేను కుదిర్చినట్టుగా ఇజ్రాయెల్-ఇరాన్ కూడా ఒక ఒప్పందం కుదుర్చుకోవాలి

- ఇజ్రాయెల్-ఇరాన్ చర్చలతో ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ సూచన
- ఇటీవల భారత్-పాక్ మధ్య తాను డీల్ కుదిర్చిన వైనం ప్రస్తావన
- అమెరికాతో వాణిజ్యం ద్వారానే ఇది సాధ్యమైందని వెల్లడి
- సెర్బియా-కొసావో, ఈజిప్ట్-ఇథియోపియా వివాదాలనూ పరిష్కరించానన్న ట్రంప్
- మధ్యప్రాచ్యంలో త్వరలో శాంతి నెలకొంటుందని ధీమా వ్యక్తీకరణ
- తాను ఎంతో చేసినా గుర్తింపు దక్కడం లేదని ఆవేదన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రస్తుతం ఉద్రిక్తంగా మారిన ఇజ్రాయెల్-ఇరాన్ వివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాలు చర్చల ద్వారా ఓ ఒప్పందానికి రావాలని, ఇటీవల తాను భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదిర్చిన తరహాలోనే ఇజ్రాయెల్-ఇరాన్ కూడా ఓ ఒప్పందం కుదుర్చుకోవాలని సూచించారు. ఇది కూడా సాధ్యమవుతుందని భావిస్తున్నానని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ట్రూత్ సోషల్'లో పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ తనదైన శైలిలో స్పందించారు. "ఇరాన్,

వివరాలు 2లో..

### జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు...
## వెనక్కి మళ్లింపు!




- బోయింగ్ 787 -9 డ్రీమ్ లైనర్ రకానికి చెందిన ఎల్ హెచ్ 752 ఫ్లైట్‌కు బాంబు బెదిరింపు
- జర్మనీలోని ఫ్రాంక్ పర్ట్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఫ్లైట్ రెండు గంటల ప్రయాణం తర్వాత వెనక్కి
- బల్గేరియన్ గగనతలం నుంచి విమానం వెనక్కి మళ్లింపు

వివరాలు 2లో..

## నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూలు

- నేటి నుంచి రైతుల ఖాతాల్లో 'భరోసా'
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు వెలువడుతుందని, సోమవారం మంత్రులతో సీఎం నిర్వహించే సమావేశంలో ఎన్నికల తేదీపై స్పష్టత వస్తుందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తొలుత మండల, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు జరుగుతాయని, ఆ తర్వాత గ్రామపంచాయతీలు, పురపాలికలకు జరుగుతాయని

వివరాలు 2లో..

## అమెరికా అండతోనే ఇజ్రాయెల్ దాడులు... మా వద్ద ఆధారాలు ఉన్నాయి



- ఇజ్రాయెల్‌పై దాడులు నిలిపివేస్తామన్న ఇరాన్
- ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యలు ఆపాలన్నది షరతు
- ఆత్మరక్షణ కోసమే దాడి చేశామన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- ఇజ్రాయెల్ వ్యూహాత్మక తప్పిదాలు చేస్తోందని అబ్బాస్ అరాక్చీ విమర్శ
- అమెరికా మద్దతుతోనే ఇజ్రాయెల్ దాడులని ఇరాన్ ఆరోపణ
- ఐరాస ఉదాసీనతపై ఇరాన్ అసంతృప్తి

వివరాలు 2లో..

# పొగాకు భారంలో.. బోర్డు సగం భరించాలి

హెచ్‌డీ బర్లీ పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కిలోలు కొనాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం ఖర్చు పెడుతున్న రూ.300 కోట్లలో రూ.150 కోట్లు పొగాకు బోర్డు భరించేలా చూడాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆదివారం ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలు, పామోలిన్ దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులపై ప్రతీకార సుంకాలు, మామిడి గుజ్జుపై జీఎస్టీ తదితర అంశాలపై వారు చర్చించారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్‌ను బోర్డు ద్వారా నియంత్రించేలా చట్ట సవరణ చేయాలని కోరారు. ముడి పామోలిన్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడం వల్ల రాష్ట్ర రైతులు నష్టపోతున్నారని సీఎం పేర్కొన్నారు. ఈ నిర్ణయం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యానికి కూడా ఇది ఇబ్బందికరమేనని వివరించారు. సుంకం తగ్గింపు నిర్ణయంపై పునరాలోచన చేయాలన్నారు.

**మామిడి గుజ్జుపై జీఎస్టీ తగ్గించాలి**

ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం తీవ్రంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా 27% సుంకం విధించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రంగంపై ఆధారపడిన రైతులు సహా 8 లక్షల మందిపై ప్రభావం పడుతుందని వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరపాలన్నారు. మామిడి గుజ్జుపై 12% జీఎస్టీని 5% చేయాలని కోరారు. వివిధ సమస్యలపై కేంద్రమంత్రికి ఆయన వినతిపత్రం అందించారు.

# సైప్రస్ చేరుకున్న ప్రధాని మోదీ.. ఎయిర్ పోర్టుకు వచ్చిన దేశాధ్యక్షుడు

- మొదటి పేజీ తరువాయి

మంత్రి కాన్‌స్టాంటినోస్ కోంబోస్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ ఘన స్వాగతం ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, గాఢమైన సంబంధాలకు అద్దం పడుతోంది. తన రాకకు సంబంధించిన చిత్రాలను ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.

ఈ సందర్భంగా సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ కూడా ఎక్స్ ద్వారా ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ, "ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సైప్రస్‌కు స్వాగతం! యూరోపియన్ యూనియన్ ఆగ్నేయ సరిహద్దు, మధ్యధరా సముద్ర ముఖద్వారం వద్ద ఇది ఒక చారిత్రాత్మక పర్యటన. అపరిమితమైన వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఇది ఒక నూతన అధ్యాయం. మనం కలిసికట్టుగా మరింత పురోగతి సాధించడానికి, పరివర్తన చెందడానికి, మరింత అభివృద్ధి చెందడానికి వాగ్దానం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. సైప్రస్ అధ్యక్షుడి ఆత్మీయ ఆతిథ్యానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలుపుతూ, "సైప్రస్‌లో అడుగుపెట్టాను. విమానాశ్రయంలో నన్ను స్వాగతించినందుకు సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌కు నా ధన్యవాదాలు. ఈ పర్యటన భారత్-సైప్రస్ సంబంధాలకు, ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు వంటి రంగాల్లో మరింత ఊపునిస్తుంది" అని తన సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌లో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం. ఈ పర్యటన సందర్భంగా ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించుకోవడం, వాణిజ్యం, పెట్టుబడులు, భద్రత, సాంకేతికత వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునే మార్గాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

# నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూలు

- మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని సూచించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పరిధిలోని కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, ఖమ్మం గ్రామీణం మండలాల కాంగ్రెస్ నాయకులతో మంత్రి ఆదివారం విడివిడిగా సమావేశమయ్యారు. అంతకుముందు కూసుమంచిలోనే వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఏరువాక' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓ రైతు క్షేత్రంలో స్వయంగా అరక దున్ని, రెండు వరసలుగా అచ్చు తోలారు. మహిళా కూలీలతో కలిసి పత్తి విత్తనాలు విత్తారు. కాంగ్రెస్ నాయకులతో సమావేశంలోనూ, వ్యవసాయ క్షేత్రంలో విలేకరులతోనూ మంత్రి మాట్లాడారు. "స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి. అభ్యర్థులను గ్రామస్థాయి నాయకత్వమే నిర్ణయించుకోవాలి. ప్రజల్లో మంచి పేరున్న వ్యక్తులనే ఎంపిక చేయాలి. నాయకుల మధ్య లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకొని ఎన్నికలకు సమాయత్తం కావాలి. పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఎవరైనా పనిచేసినట్లు నా దృష్టికి వస్తే చర్యలుంటాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులదే. సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి.

**త్వరలోనే ధాన్యం బోనస్ సొమ్ములు జమ**

రాష్ట్రంలోని రైతులకు సోమవారం నుంచి వారం రోజులపాటు 'రైతు భరోసా' పెట్టుబడి సాయం అందించనున్నాం. ఒక్క గుంట వ్యవసాయ భూమి ఉన్న రైతు మొదలు పంటలు సాగయ్యే ప్రతి ఎకరానికి రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ అవుతుంది. రైతులు వడ్డీ వ్యాపారులను, బ్యాంకులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యాసంగిలో రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బోనస్ సొమ్ములనూ కొద్దిరోజుల్లోనే జమ చేస్తాం" అని పొంగులేటి అన్నారు.

# పూణె వంతెన కూలి ఆరుగురు మృతి.. ఒక్కొక్కరికి రూ.5లక్షల ఎక్స్ గ్రేషియా

- మొదటి పేజీ తరువాయి

ఎక్స్-గ్రేషియా (పరిహారం) ప్రకటించింది. గాయపడిన వారికి చికిత్స ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు సీఎం దేవేంద్ర ఫడ్నవీస్.

వంతెన కూలిన ఘటనపై మహారా ష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తో సైప్రస్ ఉన్న ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడి ఆరా తీశారు. బాధితులకు సప్రమాదానికి గురైన ఈ వంతెన పాతదనీ దీని పరిస్థితి బలహీనపడటం, ఈ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు వంతెన కూలిపోవడానికి కారణమై ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి.

పూణేలోని తలేగావ్ సమీపంలో ఇంద్రాయణి నదిపై వంతెన కూలిపోవడం పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. సమీపంలో ఉన్న ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, అనేక మంది ప్రాణాలను కాపాడాయని అమిత్ షా ప్రశంసించారు.

కుండమాల గ్రామంలో విషాదం..

ఇంద్రాయణి నదిపై వంతెన కూలిన ఘటనతో మహారాష్ట్రలోని పూణే జిల్లాలోని కుండమల గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ ప్రమాదంలో కుందమాలకు చెందిన ఆరుగురు మృతిచెందారు.. 25 మంది గాయపడ్డారు. అగ్నిమాపక స్థానిక అధికారులు కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఆరుగురు వ్యక్తులను రక్షించారు. ఎడతెగని వర్షం కారణంగా అధిక నీటి మట్టాలు ఉన్నప్పటికీ గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# భారత్-పాక్ మధ్య నేను కుదిర్చినట్టుగా ఇజ్రాయెల్-ఇరాన్ కూడా ఒక ఒప్పందం కుదుర్చుకోవాలి

- మొదటి పేజీ తరువాయి

ఇజ్రాయెల్ ఓ ఒప్పందం చేసుకోవాలి, కచ్చితంగా చేసుకుంటాయి. గతంలో నేను భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఒప్పందం కుదిర్చినట్లే ఇది కూడా జరుగుతుంది. అమెరికాతో వాణిజ్యాన్ని (ట్రేడ్) ఉపయోగించి ఇరు దేశాల అద్భుతమైన నేతలతో చర్చలు జరిపి, సహేతుకత, సమన్వయం, వివేకాన్ని తీసుకువచ్చి, వారిని త్వరితగతిన ఓ నిర్ణయానికి వచ్చేలా చేసి, వివాదాన్ని ఆపగలిగాను!" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. కేవలం భారత్-పాకిస్తాన్ వివాదమే కాకుండా, తాను మరికొన్ని అంతర్జాతీయ సమస్యలను కూడా పరిష్కరించానని ట్రంప్ చెప్పుకొచ్చారు. "నా మొదటి విడత అధ్యక్ష పదవీకాలంలో, సెర్బియా, కొసావోలు దశాబ్దాలుగా తీవ్రంగా ఘర్షణ పడుతుండేవి. ఆ చిరకాల వివాదం యుద్ధంగా మారేందుకు సిద్ధంగా ఉండేది. నేను దాన్ని ఆపాను. గత అధ్యక్షుడు బైడెన్ కొన్ని తెలివితక్కువ నిర్ణయాలతో దీర్ఘకాలిక అవకాశాలను దెబ్బతీశారు, కానీ నేను దాన్ని మళ్ళీ సరిచేస్తాను!" అని ట్రంప్ పేర్కొన్నారు.

అంతేకాకుండా, ఈజిప్ట్, ఇథియోపియాల మధ్య నైలు నదిపై నిర్మిస్తున్న భారీ డ్యామ్ విషయంలో తలెత్తిన వివాదాన్ని కూడా తానే పరిష్కరించానని ఆయన తెలిపారు. "నా జోక్యం వల్లే, కనీసం ఇప్పటికైనా అక్కడ శాంతి నెలకొంది, అది అలాగే ఉంటుంది! అదేవిధంగా, ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య కూడా త్వరలోనే శాంతి నెలకొంటుంది! ప్రస్తుతం అనేక ఫోన్ కాల్స్, సమావేశాలు జరుగుతున్నాయి. నేను చాలా చేస్తాను, కానీ దేనికీ నాకు గుర్తింపు రాదు, అయినా ఫర్వాలేదు, ప్రజలకు అర్థమవుతుంది" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చివరగా, "మధ్యప్రాచ్యాన్ని మళ్లీ గొప్పగా చేద్దాం!" (%పీూఖజు ఎఎజు వీ×ణఋజు జూాూ +=జూాూ ూా+ూా×చీ%!) అంటూ తన పోస్ట్‌ను ముగించారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి.

# బాసరలో విషాద ఘటన... గోదావరిలో నీటమునిగి ఐదుగురు మృతి

- మొదటి పేజీ తరువాయి

చింతల్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం గమనార్హం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజస్థాన్‌కు చెందిన ఒక కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. ఈ కుటుంబంలోని మొత్తం 18 మంది సభ్యులు ఆదివారం బాసరలోని సరస్వతీ అమ్మవారి దర్శనం కోసం, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించేందుకు వచ్చారు. ఆలయ దర్శనానికి ముందు, సంప్రదాయం ప్రకారం నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఐదుగురు యువకులు నదిలోకి దిగి, నీటి ప్రవాహంలో లోపలికి వెళ్లారు. నీటి లోతుపై సరైన అంచనా లేకపోవడంతో వారు ఒక్కసారిగా మునిగిపోవడం ప్రారంభించారు.

నది ఒడ్డున ఉన్న కుటుంబ సభ్యులు ఇది గమనించి కేకలు వేశారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, నిపుణులైన ఈతగాళ్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఐదుగురి మృతదేహాలను వెలికితీశారు. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు.

మృతులను రాకేశ్, వినోద్, మదన్, రుతిక్, భరత్‌లుగా గుర్తించారు. వీరంతా 20 ఏళ్ల లోపు వయస్సు వారే కావడం మరింత ఆవేదనకు గురిచేస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గోదావరి ఘాట్ వద్ద తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు తక్షణమే తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి, అధికారులకు ఆదేశాలు**

ఈ దుర్ఘటనపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఐదుగురు యువకుల మృతి వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నదులు, నీటిపారుదల ప్రాజెక్టుల వద్దకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జలాశయాలు, నదులు, ప్రాజెక్టుల వద్ద లోతును తెలియజేస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## అమెరికా అండతోనే ఇజ్రాయెల్ దాడులు... మా వద్ద ఆధారాలు ఉన్నాయి

ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఇరాన్ సంచలన ఆరోపణలతో ముందుకొచ్చింది. ఇజ్రాయెల్ తమ దేశంపై జరుపుతున్న దాడుల వెనుక అమెరికా హస్తం ఉందని, అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనిదే టెల్ అవీవ్ ఇంతటి దుస్సాహసానికి ఒడిగట్టేది కాదని ఇరాన్ విదేశాంగ శాఖ ఉన్నతాధికారి అబ్బాస్ అరాక్చీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దాడులకు అమెరికా మద్దతు ఇస్తోందనడానికి తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అమెరికా తన నిజాయతీని నిరూపించుకోవాలంటే, ఇజ్రాయెల్ దాడులను తక్షణమే బహిరంగంగా ఖండించాలని అరాక్చీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఈ దాడులలో అమెరికా ప్రమేయం ఉందని ప్రపంచం భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. మరోవైపు, ఇజ్రాయెల్ చర్యల విషయంలో ఐక్యరాజ్యసమితి (ఐరాస) అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ, ఇరాన్‌పై దాడులకు తెగబడుతున్న ఇజ్రాయెల్‌ను వదిలేసి, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇది పక్షపాత వైఖరికి నిదర్శనమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ తమ అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయాలని చూస్తోందని, దీనిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఇరాన్ హెచ్చరిస్తోంది. ఇజ్రాయెల్ గనుక తమపై సైనిక చర్యలను నిలిపివేస్తే, తాము కూడా దాడులను ఆపేస్తామని ఇరాన్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అరాక్చీ చేసిన తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి.

**ఇజ్రాయెల్‌ది వ్యూహాత్మక తప్పిదం**

ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రంగా పేరుగాంచిన 'ది సౌత్ పార్స్ క్షేత్రం'పై ఇజ్రాయెల్ దాడి చేయడాన్ని అబ్బాస్ అరాక్చీ తీవ్రంగా ఖండించారు. ఈ గ్యాస్ క్షేత్రాన్ని ఖతార్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నామని, ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇది ఒక నిదర్శనమని ఆయన అన్నారు. యుద్ధాన్ని మరింత విస్తరింపజేయాలనే కాంక్షతోనే ఇజ్రాయెల్ ఇలాంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. "వివాదాన్ని పర్షియన్ గల్ఫ్ వరకు లాగడం ఇజ్రాయెల్ చేసిన వ్యూహాత్మక తప్పిదం. యుద్ధాన్ని ఇరానియన్ భూభాగం దాటి విస్తరించాలనే ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఇలాంటి చర్యలకు పాల్పడుతోంది," అని అబ్బాస్ అరాక్చీ ఆరోపించారు.

**డేంజర్ లైన్ దాటిన ఇజ్రాయెల్**

అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌లోని అణుస్థావరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా ఇజ్రాయెల్ ఇప్పటికే డేంజర్ లైన్ (రెడ్ లైన్) దాటిందని అబ్బాస్ అరాక్చీ అన్నారు. ఇరాన్-అమెరికా మధ్య జరగాల్సిన అణు చర్చలను దెబ్బతీయడానికే ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకపోయి ఉంటే, అమెరికాతో అణు ఒప్పందానికి మార్గం సుగమం అయ్యేదని ఆయన అభిప్రాయపడ్డారు.

## జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు... వెనక్కి మళ్లింపు!

ఇటీవల కాలంలో బాంబు బెదిరింపులు సాధారణ విషయంగా మారుతున్నాయి. తప్పుడు బెదిరింపు కాల్స్ కారణంగా పోలీసులు, భద్రతా సిబ్బంది హడావుడిగా తనిఖీలు నిర్వహించడం, చివరికి ఏమీ లేదని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకుంటున్నారు. తాజాగా జర్మనీ నుండి హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు రావడంతో కలకలం రేగింది. బాంబు బెదిరింపుతో విమానాన్ని వెనక్కి మళ్లించారు. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుండి హైదరాబాద్ బయలుదేరిన లుఫ్తాన్సా ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం భద్రతా కారణాల దృష్ట్యా తిరిగి వెనక్కి వెళ్లింది. దాదాపు రెండు గంటల ప్రయాణం తర్వాత బాంబు బెదిరింపు రావడంతో విమానాన్ని మళ్లీ ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. ఆ తర్వాత విమానాన్ని భద్రతాధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన ఎల్ హెచ్ 752 విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ విమానాశ్రయం నుండి అక్కడి కాలమానం ప్రకారం నిన్న సాయంత్రం 6 గంటలకు బయలుదేరింది. షెడ్యూల్ ప్రకారం శంషాబాద్ (హైదరాబాద్) రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి నిన్న అర్ధరాత్రి 1.20 గంటలకు చేరుకోవాల్సి ఉంది. అయితే బాంబు బెదిరింపు కారణంగా బల్గేరియన్ గగనతలం నుండి విమానాన్ని వెనక్కి మళ్లించారు.

## విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు

- మొదటి పేజీ తరువాయి

నుంచి నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. వెంటనే ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం విక్టోరియా మెమోరియల్ లో చదువుకుంటున్న అనాథ విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూన్16న జనాభా గణనకు గెజిట్ నోటిఫికేషన్

- మొదటి పేజీ తరువాయి

సదుపాయాలకు సంబంధించిన వివరాలు సేకరించనున్నారు. రెండవ దశలో జనాభా గణన చేస్తారు. ప్రతి వ్యక్తికి సంబంధించిన జనాభా, సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక ,ఇతర వివరాలు సేకరిస్తారు. ఇందులో కులగణన కూడా నిర్వహించనున్నారు. కులం గణన: 1931 తర్వాత తొలిసారిగా ఈ జనాభా గణనలో కులాల వివరాలు కూడా సేకరించనున్నారు. ఈసారి జనాభా గణన డిజిటల్ పద్ధతిలో మొబైల్ అప్లికేషన్ల ద్వారా నిర్వహించునున్నారు. ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. మార్చి 1, 2027నుంచి దేశవ్యాప్తంగా జనాభా గణను చేపట్టనున్నారు. లడఖ్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం ముందుగా అంటే అక్టోబర్ 1, 2026నుంచి జనాభాగణన నిర్వహించనున్నారు. ఈ భారీ ప్రక్రియ కోసం సుమారు 34 లక్షల ఎన్యూమరేటర్లు ,సూపర్‌వైజర్లు1.3 లక్షల మంది ఇతర సిబ్బంది పాల్గొననున్నారు. నిధులు: జనాభా గణన ప్రక్రియకు రూ.13 వేల కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఇది స్వాతంత్ర్యం తర్వాత 8వ జనాభాగణన. మొత్తం మీద 16వ జనాభా గణన. గతంలో 2021లో జరగాల్సిన జనాభా గణన కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది.

# సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 15,** సోమవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో రైతులు పాల్గొననున్నారు. జిల్లా అధికారులందరూ ఇట్టి కార్యక్రమ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి దరఖాస్తులు సమర్పించడానికి ఐ డి ఓ సి కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ సూచించారు.

## క్రీడ పాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు.

● భద్రాచలం ఎంఈఓ తోటమళ్ళ రమ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,** భద్రాచలం మండలం పరిధిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ క్రీడల పాఠశాల లో ఈ విద్యా సంవత్సరానికి దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయి. అని భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమ ఒక ప్రకటనలో తెలియజేశారు . ఈ నెల 18వ తారీకు భద్రాచల మండలం లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు సంబంధిత క్రీడాంశాలలో పోటీలు నిర్వహించ బడతాయని ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తారని ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను ఆన్లైన్లో %స్త్రంర్.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.ఉఅ% వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రింట్ ను తీసుకొని 18వ తారీకు ఉదయము 9 గంటలకు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలమునకు హాజరుకావాలని తెలిపారు.

## ఆనందోత్సవంలో తెలంగాణ ప్రజలు

● మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు
● అమ్మకు వందనం కేశంపేట మండలం ఇన్చార్జ్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 15:**సంతాపూర్ గ్రామంలో మూడు నెలల బియ్యం పంపిణీ కార్యక్రమంలో అమ్మకు వందనం మండల ఇన్చార్జ్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో తీసుకున్న అద్భుతమైన నిర్ణయం.ప్రతి నెలకు ఒకసారి ఇచ్చే బియ్యం ని వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని,నిరుపేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేసినారు. పేదల కోసం,పేదల భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని,భారతదేశంలోని అత్యుత్తమ పరిపాలన అందిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ ఆ పార్టీలో పనిచేస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నానని కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ, ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**
పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతముల తో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మ వారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించ బడినవని దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## దళితుల భూమిలో అక్రమ నిర్మాణం, ఏర్ టేల్ టవర్



● డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**జూన్ 15 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో కథనం ప్రకారం దళితుల భూమిలో అక్రమంగా నిర్మించిన సెల్ టవర్ ను తొలగించాలి.
భూ కబ్జా,అట్రాసిటి కేసులో నిందితులను అరెస్టు చేయాలి.
డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్
దళితుల భూమిలో అక్రమంగా నిర్మించిన సెల్ టవర్ ను తొలగించాలని,భూ కబ్జాకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేయసలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారంనాడు చేగుంట మండలం పోలం పల్లి లో దళితుల భూముల అక్రమణల పై నిజనిర్ధారణ బృందం పర్యటించి నది.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ పోలం పల్లి లోని సర్వే నెంబర్ 218 లో దళితుడైన కొండి సత్యనారాయణ అర ఎకరం భూమి ని దళితేతరుడైన గరికే సత్యనారాయణ నుండి కొనుగోలు చేశాడన్నారు.భూమి అమ్మిన వారు దళితుల భూమిలో సెల్ టవర్ యాజమాన్యంతో అక్రమంగా ఒప్పందం చేసుకొని భూ అక్రమణకు పాల్పడుతూ అక్రమంగా ఆదాయాన్ని పొందుతున్నాడన్నారు. సెల్ టవర్ నిర్మాణ దశ నుండి దళిత కుటుంబ ం నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న అక్రమంగా టవర్ నిర్మించారన్నారు.దళితుల పిర్యాదు మేరకు పోలీసు లు నమోదు చెసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులో భూవకబ్జాదారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూ అక్రమణ పై జాతీయ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామాల అశోక్, దళిత నేత కొండి స్వామి, భూ బాధితురాలు కొండి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సహాయనిధి పథకం సరళతరం చేయాలి.



● ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి.
● నిధి మంజూరు పరిమితిని ప్రభుత్వం ఎత్తివేయాలి.
● కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
● 84మంది లబ్దిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**కొత్తగూడెం : అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్య మంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునేవిధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్ధిదారులకు రూ. 32. 25లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశం లో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505 మందికి రూ. 3. 16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణి కావాల్సివుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ ఆస్పత్రి ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులు కొన్ని ఆస్పత్రులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రాథమిక ఆమోదం విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవంతో దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చేర్యాలకు సిఫారసు చేయాలని కోరారు. నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసి పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ల నిర్మాణం అభినందనీయం.

● భద్రాద్రి యాడ్స్ సంస్థ మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలి.
● కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని.
● ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్సు షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**లక్ష్మీవిపల్లి/కొత్తగూడెం : వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాద్రి యాడ్స్ సంస్థ స్వచ్ఛందంగా బస్సు సెల్టర్లను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం అభినందనీయమని, ఈ సంస్థను ఆదర్శనంగా తీసుకొని ఇతర సంస్థలు, ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు తమ సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డు, ఇల్లందు, పాల్వంచ క్రాస్ రోడ్డులో భద్రాద్రి యాడ్స్ సంస్థ నిర్మించిన మూడు బస్సు షెల్టార్లను ఆదివారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బస్సులకు వెచ్చివెండి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వారికి నీడ కల్పించాలనే సదుద్దేశంతో బస్సు షెల్టార్లను నిర్మించారని, వీటి నిర్వహణ భాధ్యత గ్రామపంచాయతీలకు, అధికారులకుంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 13 ప్రధాన సెంటర్లలో బస్సు షెల్టర్ల నిర్మాణంకోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, భద్రాద్రి యాడ్స్ సంస్థ వ్యవస్థాపకులు డేవిడ్ రాజు, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తుల తో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలు మూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు, శనిగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్ పర్యవేక్షించారు.
దేవాలయ ఆవరణలో నూతన గదుల నిర్మాణమునకు ఈ-టెండర్స్ ఆహ్వానం
శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు నూతనంగా నిర్మాణం కాబడిన షాపింగ్ కాంప్లెక్స్ పై భాగంలో 12 గదులు నిర్మాణమునకు ఆన్లైన్లో %ఢ్టజూ:7/వఅనవతీ.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.ఉఅ% వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోగలరు. బిడ్ డౌన్లోడింగ్ ప్రారంభ తేది: 14.06.2025 నుండి బిడ్ డౌన్లోడింగ్ ముగింపు (దాఖలు) తేది 30.06.2025 వరకు మాత్రమే. పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 15.**మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో ఉషోదయ లేజర్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 85 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చులకే అద్దాలు పంపిణీ చేస్తామని వారు తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి 25 వేల రూపాయల విలువ గల కంటి ఆపరేషన్లను 10 వేల రూపాయలకే చేస్తామని, గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్, డాక్టర్ సికిందర్, వైద్య సిబ్బంది రోమన్, రాణి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట మండలంలో ఎమ్మార్పీఎస్ బలోపేతమైన నిర్మాణ సమావేశం

**జూన్ 15 ( సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల కేంద్రంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు బుంజూరు విజయ్ మాదిగ మెదక్ జిల్లా ఇన్చార్జిగా రావడం జరిగింది ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు ఉషన్న గల మురళి మాదిగ ఏడు మండలాలకు ఇన్చార్జిగా. జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ పాల్గొనడం జరిగింది. ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో సమావేశం అధ్యక్షత వహించారు కొలుపుల రామస్వామి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అన్న, 30 ఏళ్ల పోరాటం అలుపెరుగని ముక్క హెూని దీక్షతో సామాజిక పరమైన ఉద్యమంతో ఆరోగ్యశ్రీ వృద్ధాప్య పెన్షన్లు ఒంటరి మహిళ వికలాంగుల చాలా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజల పక్షాన నిలబడి మందకృష్ణ మాదిగ అన్నగారికి పద్మశ్రీ రావడం చాలా సంతోషం మాదిగ జాతికి వన్నెతెచ్చిన పద్మశ్రీ. నేను చేగుంట మండలంలో గ్రామాలలో కమిటీలు వేయడానికి రాత్రనక పగలనక తిరుగుతుంటే నా వెనక సీనియర్ రాష్ట్ర నాయకులు మద్దూరి కృష్ణ మాదిగ వచ్చేవారు మేమిద్దరం నార్సింగ్ మండల్ ఇన్చార్జిగా అక్కడ కూడా ఎమ్మార్పీఎస్ కమిటీలు వేయడం జరిగింది మద్దూరు కృష్ణ ఈ సమావేశంలో లేకున్నా ధన్యవాదాలు తెలియజేసుకున్నారు మనం కూడా ఇకముందు సమస్యలపై పోరాటం చేయవలసిన అవసరం బాధ్యత ఉన్నది జూలై 7వ తారీఖున ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేస్తాం అని రామస్వామి చెప్పారు. ఉషన్న గల మురళి మాదిగ మాట్లాడుతూ చేగుంట మండలంలో ఎమ్మార్పీఎస్ ప్రతిష్టమైన నాయకత్వం ఉన్నది చాలా చక్కగా పనిచేస్తున్నారు. ఇకముందు కూడా విజయ్ అన్న ఇన్చార్జిగా ఆయన ఇచ్చిన సందేశాన్ని మనం పాటించాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ మాది మాట్లాడుతూ మనకి ఇన్చార్జిగా విజయ అన్నగారు వచ్చినారు ఆయన చెప్పే విషయాలను మనం ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగింది బుంజురు విజయ్ మాది మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ అన్న ఎంతగానో పోరాటం చేసినారు ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 20 మందితో స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఈరోజు భారతదేశ మొత్తం విస్తరించింది సాంఘిక పరమైన ఎన్నో కార్యక్రమంలో పాల్గొన్న అన్నగారికి పద్మశ్రీ రావడం జరిగింది. ఇది మన జాతికి గర్వకారణం ఇకముందు కూడా అన్నగారు ఏ పిలుపు ఇచ్చిన మనం దాన్ని తప్పకుండా అనుసరించాలి మనం ముందుండాలని తెలియచేయడం జరిగింది ఇకపోతే జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ స్థాపించి 31 సంవత్సరాలు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా రెపరెపలాడాలి గద్దలేని గ్రామాలలో గద్దెల నిర్మించాలి గద్దెలు ఉన్న గ్రామాలలో వాటిని అందంగా తయారుచేసి ఏడో తారీఖున జెండా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి గ్రామాలలో ఉన్న ఆల్ పార్టీ నాయకులను పిలిచి వాళ్లకు కృతజ్ఞత సభ పెట్టి వాళ్ళకు కృతజ్ఞతలు తెలియజేయండి అని చెప్తూ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి అన్న చాలా కష్టపడుతున్నారు కష్టానికి తగ్గ ఫలితం నిజాయితీగా కష్టపడ్డ వాళ్లకి ఇప్పటికైనా వస్తుందన్నారు మరి కొలుపుల రామస్వామి రాత్రి నాకు పగలనకా నిర్మాణంలో తన పాత్ర పోషిస్తున్నాడు అది ఎవరి కోసం మన మాదిగ జాతి కోసం అది ఎవరు చేసినా మన మాదిగ జాతి కోసమే చేస్తున్నాం కనుక మన వాళ్ళు ఏ పిలుపు ఇచ్చిన ముందు ఉండాలన్నారు బుంజూరు విజయ్ కొలుపుల రామస్వామిని చాలువతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా బంజూరు విజయ్ మాదిగ ఇన్చార్జి కి చాలువతో కొలుపుల రామస్వామి మాదిగ మండల్ కమిటీ సన్మానం చేయడం జరిగింది. ఉషన్న గల మురళి కి మరియు జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ కి మండల కమిటీ తరఫున మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ. కోశాధికారి బక్క సాయి బాబా. శాలువాలతో సన్మానం చేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రధాన కార్యదర్శి కాజీపూర్ వెంకన్న. కార్యదర్శి మందాపురం చిన్న ఎల్లం. ప్రచార కార్యదర్శి గూని శ్రీను. శాఖ సలహాదారులు కోన్మండ శంకర్. ఉపాధ్యక్షులు నీళ్ల రాములు, చిటోజి పల్లి, స్వామి, పట్నం బాల నరసింహులు, మైలారం స్వామి, తదితరులు పాల్గొనడం జరిగింది





# విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి.

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- డిగ్రీ కళాశాల భవనాల మరమ్మతులకు ఎమ్మెల్యే శంకుస్థాపన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**
లక్ష్మీదేవిపల్లి/కొత్తగూడెం : నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్య సంస్థ, వసతి గృహాలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులు, వైద్యసిబ్బంది ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలో శ్రీ రామ చంద్ర డిగ్రీ కళాశాలలో రూ.35లక్షల పంచాయతి రాజ్ నిధులతో చేపట్టనున్న భవనాల మరమ్మతు పనులకు ఆదివారం కూనంనేని శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకులు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేశాయని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం తో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ పరిస్థితులను అధిగమించి విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు ప్రేత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, ప్రభుత్వ విద్యసంస్థల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, విద్యుత్, త్రాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతోందని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరైన నిధులను పెద్దమొత్తంలో విద్యా సంస్థలకు కేటాయిస్తున్నామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ సి పద్మ, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, మంద వెంకటేశ్వర్లు, చారి, అఫ్సర్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు.

ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉర్దూఘర్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని టీపీసీసీ సభ్యులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ , జేబీ శౌరి, టిపిసిసి జనరల్ సెక్రటరీలు మోతుకూరి ధర్మారావు నాగ సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మాట్లాడుతు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల సమయం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు జరిగేలా ప్రణాళిక చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఈ దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా నిలిచే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసుల వెంకట్, ఎంఏ రజాక్, తంగెళ్ల లక్ష్మణ్, జిల్లా లీగల్సెల్ చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాజశేఖర్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లడి నరసింహారావు, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి దావూద్, యువజన కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి ఉస్మాన్, నిస్సార్, వాస్తు శివ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సందీప్, కాటి సంతోష్, మోకా తేజస్ కృష్ణ, తరుణ్ సింగ్, సమీర్, నిఖిల్, షాను, తదితరులు పాల్గొన్నారు...

# కూరెళ్ల పల్లె దవాఖానకు రిఫ్రిజిరేటర్ బహుకరణ ఎస్ఎస్సి బ్యాచ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** కూరెళ్ళ గ్రామంలో %బూజ%(2010-2011) బ్యాచ్ తరుపున లిఆమనగంటి నరేష్ గారి జ్ఞాపకార్థంలి మీద రిఫ్రిజిరేటర్ నీ వారి కుంటుంబ సమక్షంలో పల్లె దవాఖాన కు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో %బూజ% (2010-11) బ్యాచ్ మిత్రులు, దవాఖాన సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొనారు.

# జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేయాలి



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**దండోరా జెండా అణగారిన వర్గాలకు అండ

ముఖ్యఅతిథి:

– బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్

వివరణ :

ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రం వై యస్ ఎన్ ఫంక్షన్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో జరుపగా

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి హాజరై మాట్లాడుతూ డెబ్బై ఎనిమిది యేండ్ల స్వతంత్ర భారతదేశంలో ముప్పై ఏళ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని,

ఈ ముప్పై ఏళ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని మాట్లాడారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత , మంద కృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని ధైర్యం కలిగింది. ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని అన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు.కనుక జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని,దాని ద్వారా మాదిగలకు తొమ్మిది % రిజర్వేషన్లు దక్కాయి.

ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి రావాలని పిలుపునిచ్చారు.అలాగే ఎస్సీ వర్గీకరణతో పాటు ఆరోగ్యశ్రీ, వికలాంగులు , వృద్దులు, వితంతువుల, ఒంటరి మహిళల పెన్షన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు , మహిళల భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలగునవి ఎమ్మార్పీఎస్ సాధించి అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు . కనుక దండోరా జెండా సమస్త అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా చేసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో సభలు జరిపి ఉద్యమానికి తోడుగా ఉన్న అన్ని కులాల పెద్దలను సత్కరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలోఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు డి రామకృష్ణ మాదిగ,
వివిధ మండలాల నుండి జిల్లా, మండల స్థాయి నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ,పంగ కుమార్ స్వామి మాదిగ, గట్టు రాములు మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ, తిప్పారపు మల్లేష్ మాదిగ, తుడుం గణేష్ మాదిగ, జెర్రిపోతుల కరుణాకర్ మాదిగ,
సుంచు ప్రేమ్ మాదిగ, ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ,
బూడిద సింహాద్రి మాదిగ, టి రాజు మాదిగ,కుర్రారామ్ యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సకల జనులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- బీజేపీ కేశంపేట మండల మాజీ అధ్యక్షులు నర్సింహా యాదవ్



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 15:**సకల జనులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీజేపీ కేశంపేట మండల మాజీ అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. అర్హులకు ఇల్లు ఇవ్వకుండా... ఇందిరమ్మ కమిటీ సెలక్షన్ చేసిన వారికే ఇల్లు ఇస్తున్నారని విమర్శించారు. భూభారతి వచ్చిన పేద ప్రజల భూ సమస్యలు అలాగే ఉన్నాయని తెలిపారు. అసెండ్ పట్టా భూములకు యజమాని చనిపోయిన వారి వారసులకు విరాసత్ చేయడం లేదని అన్నారు. రాజీవ్ యువవికాసం తో యువత ను తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రైతు లకు రుణమాఫీ పూర్తి చేయలేదని తెలిపారు. రైతులకు రైతులకు గత యాసంగి, వానాకాలం రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# గ్రామ పంచాయతీ రాష్ట్ర ఉద్యోగుల సంఘం కమిటీ సమావేశం

- మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ ఏర్పాటు
- పాల్గొన్న రాష్ట్ర, జిల్లా నేతలు

**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 15:**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు, సాదుల శ్రీకాంత్, బింగి గణేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గాను ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు ప్రకటించారు. త్వరలో ఈ మేరకు అన్ని సంఘాల బాధ్యులతో మరో సమావేశం ఏర్పాటు చేయనట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోవర్ బిల్ కలెక్టర్లను జీవో 51 నుంచి మినహాయింపు చేయాలని, పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి కనీస క్లోసింగ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ అడ్హక్ కన్వీనర్లుగా పిల్లి రవి, మేకల శ్రీధర్ , కంజర్ల భాస్కర్, జంగయ్య, వంగ రవీందర్, మురళి, కొండ గొర్ల శీను, అంకం సదానందం, రత్నాపురం పద్మారావు, చిలుక మారుతి. సిహెచ్ మల్లా చారి లను ఎన్నుకున్నారు. హడ్ హాక్ కన్వీనర్లతో తో పాటు అన్ని సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో హైదరాబాదులో త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని పది జిల్లాలకు చెందిన ముఖ్యనేతలు కాడమోని జంగయ్య, కాల్ల ప్రభాకర్, గొల్లపల్లి బాబు, ఇప్ప వెంకటేష్, బాలరాజు, ఆంజనేయులు, రాజ్ మీరు, రాజేందర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ జిల్లా మైనార్టీ నాయకుని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 15.** భువనగిరి జిల్లా వలిగొండ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రవుఫ్ ను ఆదివారం అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, బొడిగె సుదర్శన్ గౌడ్ శాలువాతో సన్మానించారు. అనంతరం అబ్దుల్ రవుఫ్ మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా సమాజంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని జర్నలిస్టుల సేవలను కొనియాడారు.

# రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలి.....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -15:** రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

ఆదివారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ అందరికీ ఒకేలా చట్టం ఉండేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తయారు చేసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడంతో పాటు ప్రజలకు రాజ్యాంగం ఔన్నత్యాన్ని చెప్పేందుకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని అన్నారు.

స్వాతంత్ర్యం కోసం మన పూర్వీకులు చేసిన పోరాటాలు మర్చిపోవద్దని, స్వాతంత్ర్యం కంటే ముందు మన పరిస్థితి, రాజ్యాంగం లేకపోతే మన బ్రతుకు ఎలా ఉండేదో స్వేచ్ఛ ఉంటుందా వంటి పలు అంశాలను గుర్తుంచుకోవాలని, కేంద్రం ప్రస్తుతం రాజ్యాంగ స్ఫూర్తి మర్చిపోయి అధికారం మాత్రమే చేపట్టాలని ప్రాంతాలకు, మతాలకు చిచ్చుపెడుతూ అభివృద్ధిని విస్మరిస్తుందని, సామాన్య ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మ కు హాజరైన మాజీ మంత్రి :- సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి



**పెబ్బేరు మున్సిపాలిటీ జూన్ /16 (సి కే న్యూస్)**ఈ రోజు పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలోని ఎన్ఆర్ఐ , బిఆర్ఎస్ విభాగానికి చెందిన భువనేశ్వర్ రెడ్డి తల్లి గారు శోభమ్మ దశ దిన కార్యక్రమానికి హాజరై నివాళి అర్పించారు. అలాగే యాపర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్యం బాగాలేదని తెలుసుకొని, వెళ్లి పరామర్శించారు. కార్యక్రమం లో మండల అధ్యక్షులు వనం రాములు బిఆర్ఎస్ నాయకులు సత్య రెడ్డి, పెద్దింటి ,వెంకటేష్ సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ , మాజీ ఎంపీటీసీ శివశంకర్ గౌడ్, మజీద్, యాపర్ల ఆనంద్, హరి ప్రసాద్ రెడ్డి, గట్టయ్య మద్దిలేటి నవీన్, నర్సింహ ,మూర్తి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మావిళ్ళ కనకమ్మకు సిపిఐ ఎం నివాళి.....!




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 15,**గుండెపోటు తో అకస్మాత్తుగా మృతి చెందిన రామాలయ ప్రాంతా చిరు వ్యాపారి మావిళ్ళ కనకమ్మకు సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘన నివాళు లు అర్పించారు. ఆదివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు తో మృతి చెందిన మావిళ్ళ కనకమ్మ మృతదేహాన్ని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు లు సందర్శించి కనకమ్మ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా రామాలయ పరిసర ప్రాంతంలో చిరు వ్యాపారిగా జీవనం కొనసాగిస్తున్న కనకమ్మ అందరితో కలవడిగా ఉంటూ అజాతశత్రువుగా జీవించాలని అన్నారు. 20 13 వ సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో సిపిఐ ఎం పార్టీ మద్దతుతో ఒకటో వార్డు నెంబర్ గా పోటీ చేసి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు గట్టి పోటీని ఇచ్చి అతి తక్కువ ఓట్లతో ఓటమి చెందారని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అందర్నీ కలుపుకుపోయే కనకమ్మ మృతి వ్యాపారులతో పాటు ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ధనకొండ రాఘవయ్య స్థానిక నాయకులు సింగరాల రామకృష్ణ తదితరులు కనకమ్మకు నివాళులర్పించారు

# ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం......

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -15:**ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

ఆదివారం మంత్రివర్యులు తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.

బచ్చోడు గ్రామంలో బచ్చోడు నుండి ఉర్లగొండ డొంక వరకు 3 కోట్ల 15 లక్షలతో, రాజారాం గ్రామంలో రాజారాం నుండి జూపెడ వరకు 2 కోట్ల 42 లక్షలతో నిర్మించనున్న 2.2 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డు పనులకు, సోలిపురం గ్రామంలో సోలిపురం నుండి హలావత్ తండా వయా దర్గా వరకు కోటి 83 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి సోలిపురం గ్రామంలో ఉన్న హజ్రత్ మన్సూర్ షావలి దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించారు. కాకరవాయి గ్రామంలో పీక్యా తండా నుండి కాకరవాయి వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న 3 కిలో మీటర్ల మేర బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బచ్చోడు నుంచి ఉర్లగొండ డొంక వరకు 3.2 కిలో మీటర్ల మేర 3 కోట్ల 15 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 4 రోజులలో పని ప్రారంభించి, ప్రస్తుత సీజన్ ముగిసే లోపు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బచ్చోడు గ్రామంలో ఇప్పటి వరకు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల ప్రభుత్వం గత పాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు.

200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని, రాబోయే వారం రోజుల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు. మన ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి 10 నెలల్లో 21 వేలకోట్ల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు.

గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్ఇ శ్రీనివాసా చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం మండల ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది పాలన సందర్భంగా చంద్రబాబు పచ్చి అబద్దాలు

- సూపర్ సిక్స్ అమలు చేసేశామని నిస్సిగ్గుగా ప్రకటన
- ప్రజలకు ఏ పథకం అమలు చేశారో వివరణ ఇవ్వాలి
- కూటమి మోసాలను గణాంకాలతో సహా బయటపెట్టిన మాజీ మంత్రి బుగ్గన
- హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- వైయస్ఆర్‌సీపీ హయాంలో అన్ని హామీలు అమలు
- కూటమి పాలనలో హామీలు ఎగ్గొట్టడమే లక్ష్యం
- వైయస్ఆర్‌సీపీ హయాంలో ఆదాయం పెరిగి, అప్పులు తగ్గాయి
- కూటమి హయాంలో అప్పులు పెరిగి, ఆదాయం తగ్గింది
- ఇంత అసమర్థ పాలన ఎక్కడా చూడలేదు
- మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆగ్రహం

**హైదరాబాద్ సికె న్యూస్ ప్రతినిధి** ఏడాది కూటమి పాలనలో చంద్రబాబు నిస్సిగ్గుగా సూపర్ సిక్స్ హామీలను అమలు చేశానంటూ పచ్చి అబద్దాలు మాట్లాడారని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మండపడ్డారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ వైయస్ఆర్‌సీపీ పాలనలో అప్పులు తగ్గి, ఆదాయం పెరిగితే, కూటమి ఏడాది పాలనలో ఆదాయం తగ్గి, అప్పులు పెరిగాయంటూ సాధికారికంగా పూర్తి ఆధారాలను, గణాంకాలను వెల్లడించారు. వాస్తవాలను దాచిపెట్టి, అద్భుతమైన పాలనను అందించామని, హామీలపై ఎవరైనా ప్రశ్నిస్తే సహించనంటూ చంద్రబాబు బెదిరింపులకు దిగడం ఆయన దిగజారుడుతనంకు నిదర్శనమని ధ్వజమెత్తారు. తాను వెల్లడించిన గణాంకాలు వాస్తవం కాదు అని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు.

### ఇంకా ఆయనేమన్నారంటే..

తల్లికి వందనం స్కీమ్ ప్రారంభం, ఏడాది పాలన పూర్తి సందర్భంగా చంద్రబాబు మీడియా ద్వారా పలు అబద్దాలను మాట్లాడారు. సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసేశామంటూ, దానిపై మాట్లాడితే నాలుక మందం అంటూ ప్రతిపక్షంతో పాటు ప్రజలకు కూడా హెచ్చరిక వ్యాఖ్యలు చేశారు. నిత్యం ఆర్థికశాఖపై ముఖ్యమంత్రే సమీక్ష చేస్తుంటే, ఇక ఆర్థికశాఖ మంత్రి ఏం చేస్తున్నారు? ఎక్సైజ్ రెవెన్యూ తాకట్టు పెట్టలేదని మాట్లాడుతున్న చంద్రబాబు రాష్ట్రానికి చెందిన మొత్తం ఖనిజ సంపదను రూ.9000 కోట్లకు తాకట్టు పెట్టిన మాట వాస్తవం కాదా? ప్రభుత్వరంగ ఖనిజాభివృద్ధి సంస్థ ఏపీఎండీసీకి 300 పైచిలుకు మైనింగ్ లీజులు అప్పచెప్పి, వాటిపై అప్పులు తీసుకుంటున్న విషయం నిజం కాదా? చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా రాష్ట్ర ఖజానానే అప్పులు ఇచ్చిన వారికి హామీగా పెట్టి, రాష్ట్ర ఖజానా నుంచి నేరుగా డబ్బు తీసుకునేందుకు అనుమతించలేదా?

### పథకాల అమలు ఎప్పుడని ప్రశ్నిస్తున్నాం

ఎన్నికల ముందు తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15వేల చొప్పున 87 లక్షల మందికి ఇస్తామంటూ విస్తృతంగా ప్రచారం చేశారు. నేడు దానిలో 30 లక్షల మందికి ఎగ్గొట్టారు. అలాగే ఇస్తున్న అరకొర కూడా కేవలం రూ.13వేలు మాత్రమే ఇస్తున్నారు. యాభై ఏళ్ళ నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు నెలకు రూ.4000 చొప్పున పెన్షన్ ఇస్తామన్నారు. ఆడబిడ్డ నిధి కింద 2.07 కోట్ల మందికి నెలకు రూ.1500 ఇస్తామన్నారు. రాష్ట్రంలో 53.50 లక్షల మంది రైతులకు రైతుభరోసా కింద రూ.20వేలు ఇస్తామన్నారు. ఇందుకు ఏడాదికి రూ.10వేల కోట్లకు పైగా అవసరం కాగా, కేవలం రూ.1000 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. ఉద్యోగం రాని యువతకు నెలకు రూ.3000, మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం, రాష్ట్రంలోని 1,54,047 మందికి ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం అని ఊదరగొట్టారు. వాటిని ఎప్పుడు ఇస్తారని నేడు ప్రజలు అడుగుతున్నారు. ప్రజల తరుపున ప్రతిపక్షంగా వాటినే వైయస్ఆర్‌సీపీ అడుగుతోంది. వాటికి సమాధానంగా అన్ని సూపర్ సిక్స్ హామీలను ఇచ్చేశానని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉంది. పెర్ఫార్మెన్స్ వర్సెస్ ప్రామిస్ అనే అంశంపై కూటమి ప్రభుత్వం చేస్తున్న దానిని ఒక కేస్ స్టడీగా తీసుకోవచ్చు.

### బడ్జెట్, వ్యయాలు, సంక్షేమ లెక్కలివి

వైయస్ఆర్‌సీపీ హయాంలో సంక్షేమ క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించి ప్రతినెలా పథకాలను నిర్ధిష్టమైన తేదీల్లో అమలు చేశాం. కోవిడ్ వంటి సంక్షోభ సమయంలోనూ పథకాలను క్రమం తప్పకుండా అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌కు దక్కుతుంది. సూపర్ సిక్స్ అంటూ చెప్పుకునే చంద్రబాబు మొదటి బాల్‌లోనే ప్రజల దృష్టిలో అవుట్ అయ్యారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాం 2023-24లో బడ్జెట్ రూ.2,35,780 కోట్లు. 2024-25లో కూటమి ప్రభుత్వ బడ్జెట్ రూ.2,45,076 కోట్లు. అంటే మా కంటే కూటమి ప్రభుత్వం రూ.10వేల కోట్లు బడ్జెట్ ఎక్కువగా పెట్టింది. వైయస్ఆర్‌సీపీ హయాంలో ఏడాదికి జీతాల కోసం వెచ్చించింది రూ. 52వేల కోట్లు. పెన్షన్లు రూ. 21,500 కోట్లు, వడ్డీ చెల్లింపులు రూ.29,500 కోట్లు, ఇవ్వన్నీ కలిపితే మొత్తం రూ.1,03,000 మా హయాంలో చేసిన వ్యయం. మూలధనం పెట్టుబడి కింద చేసిన వ్యయం రూ.23,300 కోట్లు. మొత్తం బడ్జెట్ రూ. 2,35,780 కోట్లలోనే జీతాలు, పెన్షన్లు, వడ్డీలకు చేసిన వ్యయంను తీసేస్తే మిగిలిన నిధులు సుమారుగా రూ.1,09,000 కోట్లు. ఈ నిధుల నుంచే వైయస్ జగన్ గారు ప్రకటించిన అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేశాం. అలాగే కూటమి ప్రభుత్వంలో కూడా అన్ని వ్యయాలు, మిగులు నిధులు, వాటిని ఎలా ఖర్చు చేస్తున్నారో ఒక సారి చూద్దాం. కూటమి ప్రభుత్వం జీతాల కోసం ఖర్చు చేసింది రూ.59 వేల కోట్లు, పెన్షన్లు రూ.27 వేల కోట్లు, వడ్డీ చెల్లింపులు రూ.31వేల కోట్లు, ఇవ్వన్నీ కలిపితే కూటమి హయాంలో చేసిన వ్యయం మొత్తం రూ.1,18,000 కోట్లు. కూటమి ప్రభుత్వంలో చేసిన మూలధన పెట్టుబడి వ్యయం రూ.19వేల కోట్లు. కూటమి ఏడాది బడ్జెట్‌లోంచి జీతాలు, వడ్డీలు, పెన్షన్లకు చేసిన వ్యయం తీసేస్తే మిగిలిన నిధులు మొత్తం రూ. 1,07,000 కోట్లు. మరి ఇన్ని నిధులు ఉండి కూడా ఎందుకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదో చంద్రబాబు వివరణ ఇవ్వాలి. కేవలం కూటమి ప్రభుత్వంలో హామీల్లో అమలు చేసింది ఒక్క వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడం తప్ప మరొకటి కనిపించడం లేదు.

### ఏడాదిలోనే తీవ్ర ప్రజావ్యతిరేకత

ప్రశ్నించడానికే పార్టీ పెట్టాను అంటున్న పవన్ కళ్యాణ్ ఎందుకు దీనిపై మౌనంగా ఉన్నారు? వైయస్ఆర్‌సీపీ హయాంలో ఏడాది బడ్జెట్, కూటమి ఏడాది బడ్జెట్‌ను భేరీజు వేసుకుంటే నిధులను ఎలా వినియోగిస్తున్నారో అర్థమవుతుంది. ఇంత స్పష్టంగా మేం లెక్కతో సహా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను అన్ని ఆధారాలతో సహా చూపిస్తున్నాం. కూటమి ప్రభుత్వంలో అన్ని దుకాణాలు వెలవెలపోతుంటే, ఒక్క మద్యం దుకాణాలు మాత్రమే కళకళలాడుతున్నాయి. గ్రామాల్లో వ్యాపారాల కోసం కాల్ మనీ నుంచి ఫైనాన్స్ తీసుకుని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ఏడాది కూటమి పాలనపై కేకే సర్వేలోనే తీవ్ర ప్రజావ్యతిరేకత ఉందని తేల్చి చెప్పారు.

### అప్పులకు సంబంధించిన వాస్తవాలివి

అప్పులపైన చంద్రబాబు ఎన్నికల ముందు అనేక అబద్దాలను చెప్పారు. తన అబద్దాలు బయటపడతాయని అప్పుల గురించి బడ్జెట్ బుక్ లో రాకుండా డాక్యుమెంట్‌ను విడుదల చేయడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. అప్పుల గురించి వాస్తవాలను చూస్తే, రాష్ట్ర విభజన జరిగిన నాడు ఉన్న అప్పు రూ.1,40.717 కోట్లు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే నాటికి అంటే 2019 నాటికి ఉన్న మొత్తం రాష్ట్ర అప్పులు రూ.3,90,247 కోట్లు. అంటే తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అప్పు రూ.2,49,350 కోట్లు. అంటే సీఏజీఆర్ ప్రకారం చూస్తే 22.63 శాతం ఎక్కువగా అప్పులు చేశారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి అంటే 2024 నాటికి ఉన్న మొత్తం రాష్ట్ర అప్పులు రూ.7,21,918 కోట్లు. అంటే అయిదేళ్ళ వైయస్ఆర్‌సీపీ పాలనలో చేసిన అప్పులు కేవలం రూ.3,32,671 కోట్లు. వైయస్ఆర్‌సీపీ హయాంలో సీఏజీఆర్ 13.5శాతం మాత్రమే. ఇవ్వన్నీ కాగ్ నివేదికలో ఉన్న లెక్కలు. వీటిని వక్రీకరిస్తూ వైయస్ఆర్‌సీపీ హయాంలో రూ.14 లక్షల కోట్ల అప్పులు అంటూ చంద్రబాబు విష ప్రచారం చేశారు. శ్రీలకం, కంబోడియాగా ఏపీని మార్చేస్తున్నారంటూ దిగజారుడు ప్రచారం చేశారు.

### సంపద సృష్టి అంటే ఇదేనా?

సంపద సృష్టిస్తానంటూ చంద్రబాబు హామీలు ఇచ్చారు. వైయస్ఆర్సీపీ పాలనలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి వచ్చిన ఆదాయం రూ.1,57,768 కోట్లు, అలాగే 2023-24లో రూ.1,73,767 కోట్లు. అంటే ఈ రెండు సంవత్సరాల ఆదాయం చూస్తే పదిశాతం ఆదాయం పెరిగింది. ఏడాది అప్పులు చూస్తే 19 శాతం మాత్రమే పెరిగాయి. అదే కూటమి ప్రభుత్వ తొలి ఏడాదిలోనే అప్పులు 30 శాతం పెంచితే, ఆదాయం మాత్రం కేవలం 3 శాతం మాత్రమే పెరిగింది. ఇదేనా చంద్రబాబు సంపద సృష్టి? 2024 ఏప్రిల్ నాటికి రాష్ట్ర జీఎస్టీ ఆదాయం రూ. 3500 కోట్లు అయితే, 2025 ఏప్రిల్‌లో నాటికి వచ్చిన రాష్ట్ర జీఎస్టీ రూ. 2652 కోట్లు అంటే, 24 శాతం తక్కువగా వచ్చింది. గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రానికి సంబంధించిన పన్ను ఆదాయం 2024లో రూ.7483 కోట్లు కాగా, 2025లో వచ్చిన ఆదాయం రూ. 6569 కోట్లు. అంటే 12 శాతం ఆదాయం పడిపోయింది. పన్నేతర ఆదాయం ఏప్రిల్ 2024లో రూ.442 కోట్లు అయితే, 2025 ఏప్రిల్ నాటికి రూ. 345 కోట్లు. అంటే 22 శాతం తక్కువ. ఏప్రిల్ 2024లో పన్ను, పన్నేతర ఆదాయం కలిపి లెక్కేస్తే రూ. 7925 కోట్లు కాగా, 2025 ఏప్రిల్ నాటికి వచ్చిన మొత్తం ఆదాయం రూ. 6914 కోట్లు. అంటే పన్నెండు శాతం తక్కువ.

### ఉద్యోగుల సొమ్మును వాడేశారు

ఉద్యోగులకు సంబంధించి పీఆర్సీ, డీఏల అమలు ఏదీ? రాష్ట్ర విభజన జరిగినప్పుడు మొత్తం పబ్లిక్ అకౌంట్ లయబెలిటీస్ రూ.32,997 ఉంది. అందులో ఏపీ భాగం 19,138 కోట్లు. 2014-19 నాటికి రూ.76,516 కోట్లు. అంటే తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన సొమ్మును రూ.57,378 కోట్లు అదనంగా వాడుకున్నారు. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఉన్న పబ్లిక్ అకౌంట్ లయబెలిటీస్ రూ. 76,038 కోట్లు, అంటే మేం ఉద్యోగుల సొమ్మును వాడుకోకపోగా రూ.478 కోట్లు తిరిగి జమ చేశాం. కానీ ఉద్యోగులకు మా ప్రభుత్వంపై విష ప్రచారం చేశారు.

### రాష్ట్రంలో అరాచక పాలన

జనాభాను పెంచండి, చూసుకునే బాధ్యత నాదేనని చంద్రబాబు పదేపదే చెప్పారు. ఇప్పుడు ఆయన చేస్తున్నదేమిటీ? ఏడాది పాలన తరువాత కూటమి ప్రభుత్వంలో ప్రజలను బెదిరిస్తున్నారు, ప్రభుత్వం భయపడుతోంది. ఏడాదిలో రాష్ట్రంలో అరాచకం సృష్టించారు. చివరికి ప్రశ్నించే జర్నలిస్ట్‌లను కూడా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసి, వేధించారు. కొమ్మినేని శ్రీనివాసరావు వంటి సీనియర్ పాత్రికేయుడి పట్ల దుర్మార్గంగా చంద్రబాబు వ్యవహరించారు.

## ఆదివారం తిరుమలకు వస్తున్నారా?

# అయితే గుర్తుంచుకోండి




తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఆదివారం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంది. గత నెల రోజుల నుంచి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. వేసవి రద్దీని ముందుగానే అంచనా వేసిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సామాన్య భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు అవసరమైన మంచినీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. క్యూ లైన్ల వద్ద దాదాపు పన్నెండు అన్న ప్రసాదం కౌంటర్లను కూడా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసింది.

**శుక్రవారం నుంచి రద్దీ...**

గత నెల రోజుల నుంచి కంపార్ట్ మెంట్లన్నీ నిండిపోయి బయట వరకూ క్యూ లైన్లు విస్తరించి ఉన్నాయి. మే 15వ తేదీ నుంచి భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. ఎక్కువ మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇక శుక్రవారం నాడు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అభిషేక సేవ ఉండటంతో దర్శన సమయం మూడు గంటలకుపైగా తగ్గుతుంది. ఆరోజు అరవై వేల నుంచి అరవై అయిదు వేల మంది వరకూ భక్తుల దర్శించుకునే అవకాశముంది. మే, జూన్ లలో పరతి శుక్రవారం ఎక్కువ మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు.

**బయట వరకూ క్యూ లైన్...**

ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. బయట సేవా సదన్ వరకూ క్యూ లైన్ లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం ఇరవై గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు ఆరు గంటలకుపైగానే సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు నాలుగు నుంచి ఐదు గంటల సమయం పడుతుంది. నిన్న తిరుమల శ్రీవారిని 91,720 మందిభక్తులు దర్శించుకున్నారు. వీరిలో 44,678 మంది భక్తులు తలనీలాలను సమర్పించారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.80 కోట్ల రూపాయలు వచ్చింది.

## చంద్రబాబుపై ఒవైసీ కీలక కామెంట్స్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన వల్లనే లోకేశ్ రాజకీయంగా ఎదగలేకపోతున్నారని అన్నారు. కర్నూలు జిల్లా ఆదోనిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బిల్లులను అడ్డుకోవాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని చెప్పారు. అదే సమయంలో పవన్ కల్యాణ్ పై కూడా అసదుద్దీన్ ఒవైసీ విరుచుకుపడ్డారు. పవన్ పై కూడా... పవన్ సినిమాల్లో హీరో కావచ్చు కానీ, తాను అంతకంటే పెద్ద హీరోనని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోదీ తూట్లు పొడుస్తున్నప్పటికీ వీరిద్దరూ సహకరించడాన్ని ఒవైసీ తప్పుపట్టారు. జీవితంలో శాశ్వతంగా ఎవరూ ఉండరని, వారు తీసుకున్న నిర్ణయాలు పర్మినెంట్ గా ఉండిపోతాయని తెలిపారు. రాజకీయంగా ఎదిగిన పెద్ద పెద్ద నేతలు కనమరుగవుతున్నారని కూడా అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

## ఎంట్రీతోనే అదరగొట్టేస్తాడట.. ఫిదా అవుతున్న జూనియర్ ఫ్యాన్స్




జూనియర్ ఎన్టీఆర్ మూవీ టైటిల్ పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ మూవీ షూటింగ్ ప్రారంభమయిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటి వరకూ అనేక అప్ డేట్స్ ఈ మూవీ పై వచ్చినా ఫ్యాన్స్ కు పెద్దగా కిక్కు దొరకలేదు. కానీ తాజాగా ప్రశాంత్ నీల్, జూనియర్ ఎన్టీఆర్ మూవీతో రూపుదిద్దుకుంటున్న మూవీపై అదిరే టైటి ను దర్శకుడు ఫిక్స్ చేశానితెలిసింది. అందుతున్న సమాచారం మేరకు ఈ మూవీ టైటిల్ డ్రాగన్ గా పెట్టారని తెలిసింది.

**యాక్షన్.. థ్రిల్లర్ మూవీగా...**

ఫుల్లు యాక్షన్.. థ్రిల్లర్ మూవీ అయిన ఈ మూవీ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండటం సహజమే. అదే సమయలో మాస్ ఎంటర్ టైనర్ గా వస్తునన ఈ మూవీని ప్రశాంత్ నీల్ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తుండటంతో ముందుగానే మూవీకి బజ్ క్రియేట్ అయింది. టాలీవుడ్ హిస్టరీలో రికార్డులన్నింటినీ షేక్ చేసే సినిమాగా దీనిని భవిస్తున్నారు. ఈ సినిమా కోసం జూనియర్ ఎన్టీఆర్ తన లుక్ ను కూడా మార్చుకున్నారు. సన్నగా నాజూకుగా తయారైన తారక్ ను చూసి ఫ్యాన్స్ మరింత ఖుషీ అవుతున్నారు.

**స్పెషల్ అప్పియరెన్స్ కోసం...**

అయితే ప్రశాంత్ నీల్ ఈ మూవీ కోసం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా జూనియర్ ఎన్టీఆర్ ఎంట్రీతోనే వందకు ఎనభై మార్కులు కొట్టేయాలన్న ఆలోచనతో ఉన్న ప్రశాంత్ నీల్ ఈ మేరకు స్పెషల్ అప్పియరెన్స్ కోసం ప్రత్యేకంగా సెట్స్ వేయిస్తున్నారట. జూనియర్ ఎన్టీఆర్ ఈ మూవీలో కనపడటంతోనే హిట్ టాక్ వచ్చేలా ప్రశాంత్ నీల్ ప్రయత్నిస్నున్నాడట. ఇందుకోసం భారీ సెట్స్ ను డిజైన్ చేసిన ప్రశాంత్ నీల్ ఫ్యాన్స్ ఫిదా అయ్యేలా ఎంట్రీ తోనే బాక్సాఫీసును బద్దలు కొట్టేయాలన్న ప్లాన్ లో ఉన్నారట. మొత్తం మీద జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు ఇది పండగ లాంటి కబురేనని చెప్పాలి

## పార్ములా ఈ కారు రేసు కేసులో ఏసీబీ ఏం చేయబోతుంది?




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరోసారి అవినీతి నిరోధక శాఖ అధికారులు ఫార్ములా ఈ రేసు కారు కేసులో నోటీసులు జారీ చేశారు. ఈ నెల 16వ తేదీన ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసు కేసులో రెండోసారి నోటీసులు జారీ చేశారు.దీంతో రేపు ఏం జరగబోతుందన్నది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఒకసారి విచారించిన కేటీఆర్ ను మరోసారి విచారణకు పిలవడంతో బీఆర్ఎస్ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. మే 26వ తేదీనవిచారణకు రావాలని నోటీసుల్లో కోరగా, అప్పటికేముందుగా ఫిక్స్ అవ్వడంతో తాను విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత హాజరవుతానని చెప్పారు. ఈ మేరకు నోటీసులు తాజాగా జారీ చేశారు.

**ఎనిమిది నెలల నుంచి...**

ఫార్ములా ఈ కారు రేసును తెలంగాణలో ఏసీబీ అధికారులు గత ఎనిమిది నెలల నుంచి విచారణ చేస్తున్నారు. అనేక మందిని ఇప్పటికే విచారించి కేసులోఅనేక విషయాలను రాబట్టారు. దాదాపు యాభై ఐదు కోట్ల రూపాయలను విదేశాలకు మళ్లించడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టిన ఏసీబీ అధికారులు మంత్రివర్గం ఆమోదం లేకుండా హెచ్ఎండీఏ నిధులను మళ్లించడంపై ఇప్పటివరకూ అనేక మందిని విచారన జరపారు. గత ఏడాది డిసెంబరు 19వ తేదీన ఫార్ములా ఈ కారు రేసులో ఏసీబీ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. ఈ కేసులో కీలకమైన ఐఏఎస్ అధికారి అరవిందకుమార్ తో పాటు హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను కూడా విచారించింది. కేటీఆర్ ను కూడా విచారణ చేసింది.

**మరోసారి నోటీసులు ఇవ్వడంతో...**

ఈ కేసుకు సంబంధించి ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులను కూడా వర్చువల్ గా విచారించింది. దీంతో మరోసారి నోటీసులు జారీ చేసి విచారణకు రావాలని కోరడంతో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా విచారణకు సహకరిస్తానని, ప్రభుత్వ బెదరింపులకు తాను లొంగనని చెప్పారు. ఈ నెల 16వ తేదీన తాను విచారణకు హాజరవుతానని, విచారణకు సహకరిస్తానని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. పాలన చేతకానప్పుడు ఇతర విషయాలపై దృష్టి పెట్టడం సహజమేనని కేటీఆర్ ఎక్స్ లో ఇటీవల ట్వీట్ చేశారుకూడా. అయితే రేపు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఏసీబీ కార్యాలయం వద్దకు తరలి వచ్చే అవకాశముందని తెలిసింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

## ఇజ్రాయిల్ - ఇరాన్ ల మధ్య యుద్ధం తీవ్రం..

# పేలుళ్లతో దద్దరిల్లుతున్న నగరాలు




ఇజ్రాయిల్ - ఇరాన్ ల మధ్య యుద్ధం కొనసాగుతుంది. ఇరాన్ తాజాగా ఇజ్రాయిల్ పై దాడులకు దిగింది. క్షిపణులతో విరుచుకుపడటంతో ఇజ్రాయిల్ లో పలు ప్రాంతాల్లో భవనాలు నేలమట్టమయ్యాయి. పౌరుల నివాసాలు ధ్వంసమయ్యాయి. ఇరాన్ క్షిపణి దాడులను ఇజ్రాయిల్ దేశానికిచెందిన ఐరన్ డోమ్ వ్యవస్థ అడ్డుకోలేకపోవడంతో పెద్దయెత్తున నష్టం జరిగిందని చెబుతున్నారు. ఇరాన్ జరిపినదాడుల్లో ముగ్గురు మరణించారు. వందల సంఖ్యలో గాయాలపాలయ్యారు. అయితే ఇరాన్ మాత్రం ఎఫ్ 35 జెట్ లను తాము కూల్చివేశామని చెబుతుంది.

**అణుకేంద్రాలే లక్ష్యంగా...**

మరొక వైపు ఇజ్రాయిల్ కూడా ప్రతిదాడులకు దిగింది. ఖమేనీ భవనంపై ఇజ్రాయిల్ వైమానిక దాడులను నిర్వహించింది. ఈసారి కూడా ఇరాన్ లోని అణుకేంద్రాల లక్ష్యంగానే ఇజ్రాయిల్ దాడులు జరిపింది. దీంతో ఇరుదేశాలు పరస్పరం దాడులకు దిగుతుండటంతో యుద్ధమేఘాలు అలుముకున్నాయి. ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పశ్చిమాసియా తీవ్ర సంక్షోభంలో పడుతుందని అంతర్జాతీయ సమాజంలో ఆందోళన వ్యక్తమవుతుంది. యుద్ధం తీవ్రం కావడంతో భారీగా నష్టంఇరు దేశాలకు జరిగే అవకాశముందని చెబుతున్నారు.

**నివాసాలపై దాడులు...**

ఇరాన్ రాజధాని టెహ్రాన్ ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులు నిర్వహిస్తుండగా, టెల్ అవీవ్ పై ఇరాన్ క్షిపణులతో ప్రతి దాడులకు దిగింది. ఇరాన్ వందల సంఖ్యలో క్షిపణులను ఇజ్రాయిల్ గగనతల

రక్షణ వ్యవస్థ పూర్తిగా నివారించలేకపోవడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. నష్టం కూడా భారీగానే జరిగిందంటున్నారు. భారీ పేలుళ్లు జరగడంతో అనేక భవనాలు దెబ్బతినడంతో పౌరులను ఇజ్రాయిల్ ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఇజ్రాయిల్ - ఇరాన్ ల మధ్య యుద్ధాన్ని నివారించేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అమెరికా హెచ్చరికలను కూడా పట్టించుకోవడం లేదు. భారీ పేలుళ్లతో ఇరు దేశాల నగరాలు దద్దరిల్లుతున్నాయి.యుద్ధం కొనసాగే అవకాశముందని ఇరు దేశాలు హెచ్చరికలు పంపాయి.

## బంగారం కొనాలంటే ఇక భవిష్యత్ లో కష్టమేనేమో




బంగారం ధరలు మరింత ప్రియమవుతాయని ముందుగానే మార్కెట్ నిపుణులు హెచ్చరించారు. ఇప్పటికే పది గ్రాముల బంగారం ధరలు లక్ష రూపాయలు దాటేశాయి. కిలో వెండి ధరలు లక్షా ఇరవై వేల రూపాయలకు చేరుకున్నాయి. ఇలా బంగారం, వెండి ధరలు పెరుగుతూ పోతే సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఎలా కొనుగోలు చేస్తారు? వారికి బంగారం భారంగా మారింది. బంగారం కొనాలంటేనే భయపడిపోయే పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. మధ్యలో కాస్త తగ్గినట్లు కనిపించినా తిరిగి బంగారం ధరలకు రెక్కలు వస్తున్నాయి. కొనుగోలు చేద్దామనే లోపు ధరలు అందనంత దూరంగా వెళ్లిపోతున్నాయి.

**అందరికీ సాధ్యం కాదు...**

బంగారం కొనుగోలు చేయాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో అందరికీ సాధ్యం కాదు. కేవలం కొందరికి మాత్రమే కొనుగోలు శక్తి ఉంటుంది. బంగారం అరుదైన వస్తువుగా మారే ఛాన్సులు కనిపిస్తున్నాయి ఇజ్రాయిల్ - ఇరాన్ ల మధ్య యుద్ధం కూడా బంగారం ధరలపై ప్రభావం చూపినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, విదేశాల్లో నెలకొన్న ద్రవ్యోల్బణం, డాలర్ తో రూపాయి తగ్గుదల, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాలతోనే బంగారం ధరలు ఇలా అమాంతం పెరిగిపోతున్నాయన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. బంగారం ధరలు పెరగడమే కానీ, తగ్గడమనేది ఇక జరగదని కూడా చెబుతున్నారు.

**నేడు స్థిరంగా...**

పెళ్లిళ్ల సీజన్ పూర్తి కావడంతో ఇక బంగారం కొనుగోలు చేసే వారు కూడా లేరు. దీంతో జ్యుయలరీ దుకాణాల యజమానులు తమ నిర్వహణల ఖర్చు కూడా రాకపోవడంతో ఆఫర్లు ప్రకటిస్తున్నారు. అయినా ఏ మాత్రం స్పందన లేదు. ఈరోజు దేశంలో బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వెండి ధరలు నిలకడగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో బంగారం, వెండి ధరలు ఉదయం ఆరు గంటలకు నమోదయిన ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 93,200 రూపాయలుగా నమోదయింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,01,680 రూపాయలుగా కొనసాగుతుంది. కిలో వెండి ధర 1,20,000 రూపాయలుగా ట్రేడ్ అవుతుంది.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## రాజధాని ఏంటంటే?

వైసీపీ అధినేత జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అంటే లేదనే తెలుస్తుంది. రాష్ట్రం మరోసారి విభజన కాకుండా ఉండాలంటే మూడు రాజధానులు అవసరమని ఇప్పటికీ జగన్ నమ్ముతున్నారు. గత ఎన్నికలకు మూడు రాజధానుల నినాదంతోనే వైఎస్ జగన్ వెళ్లారు. అయితే మూడు ప్రాంతాల ప్రజలు జగన్ పార్టీని ఆదరించలేదు. దీంతో రాజధాని అమరావతి అంశం మూడు ప్రాంతాల్లో పనిచేసిందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే గెలిచే వారమని చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వంటి వారయితే మూడు రాజధానుల కథ ముగిసిందన్నట్లుగా మాట్లాడారు.

**అదే ప్రధాన కారణమయితే...**

అయితే గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినడానికి అమరావతి కారణం కాదని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అమరావతి రాజధాని అంశమే ప్రధానంగా మారితే ఇటు రాయలసీమ, అటు ఉత్తరాంధ్రలో ఎందుకు ఊడ్చుకుపోతామని ఎదురు ప్రశ్నిస్తున్నారట. అసలు గత ఎన్నికలలో ఓటమికి అమరావతి కారణం మాత్రం కాదని, ఓట్ల శాతం ఒక్కసారిగా పెరగడంతో పాటు ఈవీఎంల వల్లనేనని జగన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కేవలం అమరావతి రాజధానికి మాత్రమే నిధులు ఖర్చు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలు కూడా అందచేయకపోవడం తమకు కలసి వస్తుందని అంటున్నారట.

**వేల కోట్లు పోసి...**

రాజధానిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా, అక్కడ దశల వారీగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఒక్కసారి అప్పులు చేసి నిధులు కుమ్మరించడాన్ని కూడా ఇతర ప్రాంతాల ప్రజలు తప్పుపడుతున్నారని జగన్ సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అందుకే వెన్నుపోటు దినం పిలుపు నిస్తే రాష్ట్రం నలుమూలల ఉత్తరాంధ్ర, రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, ప్రజలు వెల్లువెత్తడానికి కూడా కారణం ప్రభుత్వం పెల్లుబుకుతున్న అసంతృప్తి మాత్రమేనని అంటున్నారట. వచ్చే ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని అని మ్యానిఫేస్టోలో పెట్టే అవకాశం మాత్రం కనిపించడం లేదు. అయితే అదే సమయంలో రాజధాని ప్రస్తావన లేకుండానే ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని తెలిసింది.

**మం నలభై వేల ఎకరాలను...**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎన్ని నిధులు వెచ్చించినా నాలుగేళ్లలో పనులు పూర్తి కావని, అయితే కొన్ని కీలక సంస్థలను మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు రాజధానికి మరో నలభై వేల ఎకరాలను సేకరించడం కూడా అనవసరమన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నారని చెబుతున్నారు. రాజధాని అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూడా సీనియర్ నేతలకు జగన్ సూచించినట్లు తెలిసింది. దీనిపై పార్టీ స్టాండ్ తాను మాత్రమే ప్రకటిస్తానని, అది అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని చెబుతున్నారు. అంతే తప్ప ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లారని మాత్రం అనుకోవద్దని కూడా జగన్ చెబుతుండటం విశేషం.



### ఆధ్యాత్మికం : ఇంట్లో కర్పూరం వెలిగిస్తే నెగెటివ్ ఎనర్జీ పోతుందా..

# కర్పూరానికి అంత శక్తి ఉందా..?

*హిందువులు పూజలు చేస్తుంటారు. కొంతమంది రోజు పూజ చేస్తారు.. మరికొందరు వారానికొకసారి .. ఇంకొందరు .. పండగకో.. పబ్బానికోచేస్తారు. పూజ చివరిలో కర్పూరం వెలిగిస్తారు. ఆధ్యాత్మిక గ్రంధాల ప్రకారం.. హారతి ఇచ్చిన తరువాతనే పూజ సంపూర్ణంగా ముగిసిందని భావిస్తారు. పూజలో కర్పూర హారతికి ఎందుకు అంత ప్రాధాన్యత ఉందో తెలుసుకుందాం..*

పూజ చేసేటప్పుడు ఉపయోగించే వస్తువులన్నింటికి శాస్త్రీయ పరంగా.. ఆరోగ్య పరంగా కూడా చాలాఉపయోగాలున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. పూజలో కర్పూరం వెలిగించడం వలన ఇంట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియా నశిస్తుంది. అంతే కాకుండా ఇంట్లో ప్రతికూల శక్తి పాజిటివ్?గా మారుతుందని పండితులు చెబుతున్నారు.

ఆయుర్వేద వైద్యంలో కర్పూరానికి ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. సహజ సిద్ధ పద్దతిలో దీనికి తయారు చేసేవారు ఆవుపేడను.. మోదుగు.. జమ్మి.. రావి.. పుల్లలను .. ఉపయోగిస్తారు. వీటిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. వీటితో తయారు చేసిన కర్పూరం పొగ... పీల్చితే శ్వాశకోస వ్యాధులకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. మరో ముఖ్య విషయం ఏంటంటే.. కర్పూరాన్ని మెత్తగా మిక్సీ చేసి.. నీటిలో కలిపి నేలను తుడిస్తే చీమలు... బ్యాక్టీరియా .. ఇతర హాని కీటకాలు ఉండవు. ఇంట్లో కర్పూరాన్ని గాజు పాత్రలో ఉంచడం వల్ల స్వచ్ఛమైన గాలి ప్రసరిస్తుందని చెబుతున్నారు. ప్రతి రోజు కర్పూరాన్ని వెలిగించడం వలన ఇంట్లో ఉండే చెడుగాలి బయటకు వెళ్లి పర్యావరణం స్వచ్ఛంగా మారుతుంది.కర్పూరాన్ని వెలిగించడం వలన గాలిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుంది. అందుకే కలుషిత ప్రాంతాలలో నివసించే ప్రజలు వ్యాధులను నివారించడానికి కర్పూరాన్ని వెలిగించాలని చెబుతున్నారు.


సహజంగా రాత్రి సమయంలో ప్రతికూల శక్తులు తిరుగుతుంటాయని పండితులు చెబుతుంటారు. ఆధ్యాత్మిక నిపుణులు తెలిపిన వివరాలప్రకారం సాయంత్రం కర్పూరం వెలిగిస్తే.. ఆ పొగ ప్రభావంతో ఇంట్లోకి అలాంటి రావని నమ్ముతుంటారు.

## ఇది తింటే ఎక్కువకాలం బతుకుతారు...
## అమెరికాలోని వెర్మోంట్ యూనివర్సిటీ పరిశోధకులు






హైటెక్? యుగంలో పొద్దున లేచిన దగ్గరి నుంచి పడుకోనేంత వరకు బిజీ..బీజీ.. ఈ లైఫ్? లో వేళకాని వేళల్లో ఆహారం తీసుకోవడం, వ్యాయామానికి దూరంగా ఉండటం మొదలైన కారణాలతో చాలామంది బరువు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక బరువు కారణంగా ఊబకాయ సమస్యలు తలెత్తి జీవితాంతం అనారోగ్యంతో బాధపడుతూనే ఉంటున్నారు. అలాంటి వాళ్లు పండుమిర్చి తింటే బరువు తగ్గడంతో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందంటున్నారు పరిశోధకులు. పండు మిరపకాయలను తరచూ తినడం వల్ల అధిక బరువు తగ్గించుకోవచ్చని అమెరికాలోని వెర్మోంట్ యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు.. పదహారు వేల మందిపై పరిశోధనలు చేసిన సైంటిస్టులుతరచూ పండు మిరపకాయలు తినడం వల్ల బరువు తగ్గుతారని నిర్ధారించారు.



అంతేకాదు ఇవి తినడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. దీనిలో ఉండే క్యాప్సైసిన్ అనే పదార్థం యాంటీ ఆక్సిడెంట్ పని చేసి శరీరంలోని బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేస్తుంది. దీని ద్వారా మనిషి ఆయుష్షు కూడా పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు.



కుశిత కల్లపు క్యూట్‌నెస్‌ని వెదజల్లుతుంది

# ప్రేమలు బ్యూటీ రేటు అదరగొడుతుందిగా!

ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రతీ వారం స్టార్లు మారుతూ ఉంటారు. ఒక వారం ఒకరు విజేతగా నిలిచి స్టార్ అయితే, మరోవారం ఇంకొకరు స్టార్ అవుతాయి. అందుకే ఇండస్ట్రీలో ఎవరెప్పుడు క్లిక్ అవుతారో, ఎవరికెప్పుడు ఎలాంటి స్టార్‌డమ్ వస్తుందో ఎవరూ చెప్పలేరు. కొంతమంది ఎన్నేళ్లు కష్టపడినా క్లిక్ అవకపోతే, మరికొందరికి మాత్రం ఫేమ్ వచ్చి రాత్రికి రాత్రే ఫేమస్ అయిపోతుంటారు. ప్రేమలు సినిమాలో నటించిన మమిత బైజు కు కూడా ఇలాంటి అదృష్టమే పట్టుకుంది.

ప్రేమలు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయిన మమిత ప్రస్తుతం తెలుగు, తమిళంలో పలు సినిమాల్లో నటిస్తోంది. వరుసపెట్టి సినిమాలు చేస్తున్న అమ్మడు, క్రేజ్ ఉన్నప్పుడే క్యాష్ చేసుకోవాలనే ఆలోచనతో తన రెమ్యూనరేషన్ ను కూడా బాగా పెంచిందని వార్తలు వినిపిస్తున్నాయి. మలయాళ ఇండస్ట్రీలో ముందుగా ఎన్నో సినిమాల్లో



సపోర్టింగ్ రోల్స్ చేసిన మమితకు ప్రేమలు సినిమా మంచి క్రేజ్ ను తెచ్చిపెట్టింది. ఆ సినిమా వల్లే అమ్మడికి పలు భాషల్లో అవకాశాలొస్తున్నాయి. ప్రస్తుతం మమిత టాలీవుడ్ లోని అగ్ర నిర్మాణ సంస్థ అయిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న డ్యూడ్ సినిమాతో పాటూ దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న జననాయగన్ లో కూడా నటిస్తోంది. ఇంతకుముందు ఒక్కో సినిమాకు రూ. 50 లక్షలు లోపే ఛార్జ్ చేసిన మమిత, ఇప్పుడు డ్యూడ్ కోసం రూ.75 లక్షలు తీసుకుంటుందట. విజయ్ తో చేస్తున్న జననాయగన్ సినిమాకైతే ఏకంగా మమిత రూ. 1 కోటి ఛార్జ్ చేస్తుందని సమాచారం. ఈ రెండూ సినిమాలూ మంచి టాక్ తెచ్చుకుని హిట్ గా నిలిస్తే మమిత క్రేజ్ మరింత పెరగడం ఖాయం. అప్పుడు ఈ రెమ్యూనరేషన్ ను మమిత ఇంకా పెంచే అవకాశాలున్నాయి.



సంజీదా షేక్ తన తాజా ఫ్యాషన్ షూట్‌లో చాలా అందంగా ఉంది

# ఇన్నర్‌లో సిద్ధిక రెబల్ యాటిట్యూడ్

సిద్ధికా శర్మ పరిచయం అవసరం లేదు. నేచురల్ స్టార్ నాని సరసన పైసా వసూల్ చిత్రంలో నటించింది. కానీ టాలీవుడ్ లో ఈ భామకు కలిసి రాలేదు. అటు హిందీ పరిశ్రమలో ప్రయత్నించినా కానీ, ఆశించినంతగా పాపులర్ కాదు. అడపాదడపా పంజాబీ మ్యూజిక్ ఆల్బమ్ లతో అభిమానులకు మాత్రం టచ్ లో ఉంది. తాజాగా సిద్ధిఖి శర్మ మరో పంజాబీ సింగిల్ తో అభిమానుల ముందుకు వచ్చింది. అయితే సిద్ధిక శర్మ సోషల్ మీడియాల్లో తన అభిమానులకు కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటిస్తోంది. తాజాగా ఈ బ్యూటీ ఇన్నర్ సొగసును ఎలివేట్ చేస్తూ, కుర్రకారు హృదయాలను స్పర్శించింది. బ్లాక్ కలర్ ఇన్నర్, కాంబినేషన్ బ్లాక్ ట్రాక్ ని ధరించిన సిద్ధిక రెబలియన్ స్టైల్లో ఫోజులిచ్చింది. బ్లాక్ ఇన్నర్ పై కవరింగ్ కోట్ ని కూడా ధరించింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే సిద్ధిక సినిమాలు, సిరీస్ లతో బిజీగా ఉంది. మరోవైపు సింగిల్స్ లోను నర్తిస్తోంది. ఇటీవలే విడుదలైన -ఓయే మఖ్నా- నుండి రొమాంటిక్ ట్రాక్ - ఎన్హా అంఖియాన్ చ్ పావా కివే కజ్రా-లో కొత్త జంట సిద్ధికా శర్మ - అమ్మీ విర్క్ పై గీతం. ఇప్పుడు టి సిరీస్ భూషణ్ కుమార్ నిర్మించిన తాజా ఆల్బమ్ లో సిద్ధిక మరోసారి మెరిసింది. అద్భుతమైన ఎమోషన్స్ పలికిస్తూ మంచి సాహిత్యంతో పాటల్ని స్వరపరిచే గాయకుడు-స్వరకర్త మనన్ భరద్వాజ్ రొమాంటిక్ గీతం-మై తేరే సంగ్-లో సిద్ధికకు అవకాశం కల్పించారు. ఇది ఒక అందమైన రొమాంటిక్ సాంగ్. ఒక చిన్న టౌన్ లో అందంగా మలిచారు. మానవ్ తో సిద్ధిక రొమాన్స్ గొప్పగా పండింది. ఈ పాటకు సాహిల్ బఘ్రా దర్శకత్వం వహించారు.



ఇప్పుడు అన్ని స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. బాలీవుడ్ - పంజాబీ మ్యూజిక్ సర్క్యూట్‌లో ఇప్పటికే సుపరిచితమైన పేరు మనన్ భరద్వాజ్, యానిమల్ నుండి అర్జన్ వైల్లీ, యారియన్ 2 నుండి ఊంచి ఊంచి దీవారేన్ లతో పాపులరయ్యాడు. అతడి నుంచి లేటెస్ట్ సాంగ్ -మై తేరే...- ప్రేక్షకులను ఆకట్టుకుంది.